క్లుప్తంగా

క్రీడారంగానికి పెద్దపీట

కాశిబుగ్గ: రాష్ట్ర క్రీడారంగ చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా రూ.325 కోట్ల నిధులు బడ్జెట్‌లో కేటాయించి కొనఊపిరితో ఉన్న క్రీడారంగానికి ఊపిరి పోసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎస్ఏటీజీ కాంట్రాక్ట్ కోచ్ అసోసియేషన్ అధ్యక్షురాలు టీవీఎల్.సత్యవాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిధుల లేమితో మౌనంగా రోదిస్తున్న స్టేడియాలకు నిధుల కేటాయింపుతో తిరిగి ప్రాణప్రతిష్ఠ చేసినట్లయిందని తెలిపారు. ఎంతో మంది యువత, చిన్నారుల క్రీడా భవిష్యత్ కోసం చర్యలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిధులు కేటాయింపులో విజయం సాధించిన సాట్ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణి ప్రసాద్‌కు అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

తాటి మొక్కలు నాటాలి



హసన్‌పర్తి: చెరువు కట్టలపై తాటి మొక్కలు నాటాలని అధికారులను మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు కోరారు. 55వ డివిజన్ భీమారంలోని శ్యామల చెరువు, పుట్టలమ్మ చెరువులను గీతకార్మికులతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. నగరం విస్తరిస్తున్న క్రమంలో తాటి చెట్లు, ఈత చెట్లు అంతరించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హరితహారంలో భాగంగా చెరువు కట్టలపై తాటి, గిరుకతాళ్లు, ఈత మొక్కలను నాటాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు రమేష్, ప్రవళిక, గౌడ సంఘం అధ్యక్షుడు రాజేందర్, డైరెక్టర్లు శ్రీకాంత్, నరేందర్, రామకృష్ణ, శ్రీధర్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు సంగాల ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ముళ్ల పొదల తొలగింపు



ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ పడమరకోట వీరునిగడ్డ నుంచి దూపకుంట వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను బుధవారం తొలగించారు. బల్దియా అధికారుల ఆధ్వర్యంలో కార్పొరేటర్ వేల్పు గొండ సువర్ణ పర్యవేక్షణలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అలాగే, విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను నరికివేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బోగి సురేష్, విద్యుత్ సిబ్బంది ఉపేందర్, రాజేష్, కార్తీక్, రైతులు సత్యం, పుప్పాల రవి, బొబ్బిలి, అలిస్టన్, కృష్ణ, కుమారస్వామి, రాజు, కోటి, రాజేష్, కుమార్, శానిటరీ జవాన్ హరినాథ్, రమేష్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం



వరంగల్: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ రూ.2.91లక్షల కోట్లలో విద్యారంగానికి కేవలం రూ.21,292 (7.31శాతం) కోట్లు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఏఐఎస్‌బీ జాతీయ కమిటీ సభ్యుడు హకీమ్ నవీద్ ఆరోపించారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని అనేక సందర్భంలో విన్నవించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి, తీవ్ర నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా రూ.7వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాకేష్



కాజీపేట: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాజీపేట పట్టణానికి చెందిన పోగుల రాకేష్ నియమితులయ్యారు. ఈమేరకు 63వ డివిజన్ బాపూజీనగర్ కాలనీలో రాకేష్‌కు నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గురువారం అందజేశారు.

రెడ్డి సంఘం ఉపాధ్యక్షుడిగా రాంరెడ్డి



హసన్‌పర్తి: రెడ్డి సంఘం హసన్‌పర్తి మండల ఉపాధ్యక్షుడిగా దేవన్నపేటకు చెందిన అయ్యాల రాంరెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జున కిషన్‌రెడ్డి గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మూణ్నాళ్ల ముచ్చటేనా?

- బస్టాండ్ రోడ్డులో మళ్లీ గుంతలు
- వాహనదారులకు తప్పని తిప్పలు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని కొత్త బస్టాండ్ రోడ్డు కథ మళ్లీ మొదటికొచ్చింది. ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల నుంచి బస్టాండ్ జంక్షన్ వరకు గుంతలమయమైన రోడ్డులో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. అధ్వానంగా ఉన్న రోడ్డు దుస్థితిని పత్రికలు, మీడియా వెలుగులోకి తీసుకురావడంతో స్పందించిన అధికారులు గుంతలను పూడ్చారు. మరమ్మతులు చేసి వారం రోజులు కూడా కాకముందే మళ్లీ రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో బస్టాండ్ రోడ్డులో అడుగుకో గుంత, అందులో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. నాసిరకం పనుల వల్లే గుంతలు ఏర్పడ్డాయని ప్రజలు విమర్శిస్తున్నారు.



అధ్వానంగా మారిన రహదారి



గుంతల రోడ్డులో నుంచి వెళ్తున్న వాహనాలు



లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

హసన్‌పర్తి: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించి అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. హసన్‌పర్తిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండలంలోని విలీన గ్రామాల వార్డుల మహాసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ సర్కారు.. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని విమర్శించారు. కార్మిక చట్టాలన్నీ రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తోందని ధ్వజమెత్తారు. మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా వారి జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రేణుకుంట్ల సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్మికులు శ్రీలత, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాగుల రమేష్

నూతన కమిటీ ఎన్నిక

సీఐటీయూ హసన్‌పర్తి మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా రేణుకుంట్ల సురేష్, కార్యదర్శులుగా నాగరాజు, సంగాల రాజు, కోశాధికారిగా సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పుల్లా అశోక్, గౌరవ అధ్యక్షుడిగా బరుపట్ల మహేష్, సలహాదారులుగా భిక్షపతి, లక్ష్మణ్, ప్రణయ్, సుజాత, సహాయ కార్యదర్శులుగా రోహిత్, సుధాకర్, శ్రీలత, సునీల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన



వరంగల్ లీగల్: వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యూ బార్ అసోసియేషన్ అంబేడ్కర్ హాల్‌లో న్యాయవాదులకు కాకతీయ ఐ ఆస్పత్రి సిబ్బంది నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.జీవన్‌గౌడ్ తెలిపారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కళ్ల ఆరోగ్యానికి తాజా ఆకుకూరలు, విటమిన్ ఏ, పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ల్యాప్‌టాపులు, కంప్యూటర్లను అధికంగా వినియోగించవద్దని తెలిపారు. న్యాయవాదుల సంఘం నేతలు సుదర్శన్, గోపికారాణి, సాంబశివరాజు, రాజ్‌కుమార్, మాలతి, శ్రుతి పాల్గొన్నారు.

బీసీల హామీలను నెరవేర్చండి



కాజీపేట అర్బన్: బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు తోట శివ సూచించారు. ఈమేరకు కాజీపేట తహసీల్దార్ భావ్‌సింగ్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దర్గా పీఏసీఎస్ డైరెక్టర్ కాయిత రాజ్‌కుమార్ యాదవ్, మేకల శ్రవణ్‌యాదవ్, సుంచు ప్రశాంత్, వరికోల్ వీరేందర్, రానాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

6న చుండూరు మృతవీరుల యాదిసభ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కాశిబుగ్గ: ఆగస్టు 6న క్రిస్టియన్ కాలనీ తెలంగాణ జంక్షన్‌లో జరగనున్న చుండూరు మృతవీరుల 33వ వర్ధంతి యాది సభ, ప్రజా యుద్ధనౌక గద్దర్, ఉర్దూ దినపత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయాలని సామాజిక ప్రజాకవుల, కళాకారుల స్మారక కమిటీ రాష్ట్ర కన్వీనర్ గద్దం శరత్ పిలుపునిచ్చారు. ఈమేరకు లేబర్‌కాలనీలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద సభలకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కవులు, కళాకారులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రాంమూర్తి, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దల కుమారస్వామి, లింగాల ఇమ్మానుయేలు, పోగుల కన్నయ్య, గద్దం సుధాకర్, ల్యాదల్ల భరత్, కంజర్ల జాకబ్ పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు ఘన నివాళి

వరంగల్ చౌరస్తా: కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు గురువారం సాయంత్రం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. వరంగల్ చౌరస్తా నుంచి జేపీఎన్ రోడ్డు, పాత లక్ష్మి టాకీస్, మండి బజారు మీదుగా పోచమ్మమైదాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. బీజేవైఎం సభ అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో కార్గిల్ వీరులకు నివాళి అర్పించారు. కార్యకమంలో ముఖ్యఅతిథిగా నామిని మహేష్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, నాయకులు కొండేటి శ్రీధర్, అరూరి రమేష్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం కిషోర్ షా, గందె నవీన్, వన్నాల వెంకటరమణ, జలగం రంజిత్, ఆడెపు స్వప్న, సుజాత, బాకం హరిశంకర్, రేసు శ్రీనివాస్, మోర్చా నాయకులు పాల్గొన్నారు.



కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు

అక్రమ అరెస్టులు సరికాదు

వరంగల్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అసెంబ్లీ ఎదుట ఆందోళన చేసిన పీడీఎస్‌యూ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని, వారిని వెంటనే విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు కె.గోవర్ధన్, రాచర్ల బాలరాజు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో పీడీఎస్‌యూ నాయకులు బోనగిరి మధు, పి.నాగరాజు, నవీన్, ప్రణయ్‌లతో పాటు ప్రవీణ్, శ్యామ్, నాగరాజు, యశ్వంత్, మహేష్, విజయ్‌తో పాటు 30మంది ఉన్నారని తెలిపారు.

బాధితుడికి పరామర్శ

ఖిలా వరంగల్: ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకుని క్షేమంగా ఇంటికి చేరిన న్యాయ వేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్‌ను న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య యాదవ్, కొమ్మినేని భూపాల్‌రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామల సుధాకర్, హనుమకొండ జిల్లా కార్యదర్శి మురళీయాదవ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవాలి



విద్యారణ్యపురి: విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు

కేయూ క్యాంపస్: ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించి వాటిని బలోపేతం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువగా నిధులు కేటాయించారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని సూచించారు. సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార సురేష్, కేయూ అధ్యక్షుడు దూడపాక నరేందర్, ఇన్‌చార్జ్ మచ్చ పవన్‌కల్యాణ్, బాధ్యులు హర్షం చరణ్, కిరణ్, సాయి, వెంకటేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. హనుమకొండలోని పలు ప్రభుత్వ పాఠశాలలను గురువారం సందర్శించినట్లు ఆయన తెలిపారు. చాలా పాఠశాలల్లో కనీస వసతులైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు సరిగాలేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి స్కావెంజర్లను నియమించాలని సూచించారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రాకేష్, నాయకులు రాజేష్, మహేష్, రాజు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

కాజీపేట: కాజీపేట పట్టణంలో గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు విక్రయిస్తున్న పలు దుకాణాలపై పోలీసులు గురువారం దాడులు చేశారు. శివాలయం వీధిలోని ఏబీసీ కిరాణం షాపులో టొబాకో, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, షాపు యజమాని గౌరిశెట్టి విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. దాడుల్లో సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సైలు శివకృష్ణ, లవన్‌కుమార్, అనిల్‌కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

'మార్నేని'కి అభినందనలు

కాజీపేట: తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన మార్నేని రవీందర్‌రావును కాజీపేట పట్టణ కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. మైసారపు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో రవీందర్‌రావుకు పూల మొక్క అందజేశారు. కార్యక్రమంలో సిలువేరు విజయభాస్కర్, బర్ల రాజ్‌కుమార్, మాతంగి స్వామి, శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించి బదిలీ చేయాలి

వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న సఫాయి కార్మికులు, జవాన్లు, లైన్ మెన్లు, చైన్ మెన్లతోపాటు ఇతర నాలుగవ తరగతి ఉద్యోగులకు ప్రమోషన్ కల్పించి బదిలీ చేయాలని, లేకుంటే బదిలీలను విరమించుకోవాలని ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇన్‌చార్జ్ అడిషనల్ కమిషనర్ కృష్ణారెడ్డితో గురువారం సమావేశమయ్యారు. బదిలీల జీఓను రద్దుచేసి కార్మికులు అభద్రతకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల భిక్షపతి, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు వేల్పుల ధర్మరాజు, ఏఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి, నాయకులు మున్నంగి రఘు, తెలకపల్లి మూర్తిరాజు, జున్ను ప్రకాష్, పుల్ల రమేష్, నమిండ్ల కృష్ణస్వామి, రమేష్, షమీమ్, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణారెడ్డితో సమావేశమైన ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు

26, 27 తేదీల్లో ఎన్ఏసీపై శిక్షణ

కాశోజీ సెంటర్ : నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేపై 26, 27 తేదీల్లో శిక్షణ నిర్వహిస్తున్నట్లు వరంగల్ డీఈఓ వాసంతి తెలిపారు. ఎన్ఏసీ శిక్షణ కార్యక్రమ నిర్వహణపై గురువారం సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 26న ప్రాథమిక స్థాయి శిక్షణా కార్యక్రమం జీహెచ్ఎస్ వరంగల్ మట్టెవాడలో ఉన్నత పాఠశాల తెలుగు, ఇంగ్లిష్, రిసోర్స్ పర్సన్స్‌కు నిర్వహించనున్నట్లు తెలిపారు. 27న కృష్ణాకాలనీలోని జీహెచ్ఎస్ పాఠశాలలో.. ఉన్నత పాఠశాల గణితం, బయాలజీ, ఫిజికల్ సైన్స్, సోషల్ సబ్జెక్టుపై శిక్షణ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

బీటెక్ విద్యార్థి ఫీజు కోసం ఆర్థిక సాయం



విద్యారణ్యపురి: ఎస్ఆర్ యూనివర్సిటీలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న వరంగల్‌కు చెందిన కొంగల హాసినికి ఫీజు చెల్లింపు నిమిత్తం రూ.లక్షా 7వేల 500 విలువగల చెక్కును విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ అందజేశారు. ఈమేరకు ఎన్ఆర్ఐ కొండపెల్లి దీప్తి సహకారంతో హనుమకొండలోని ఒయాసిస్ అనాథాశ్రమంలో ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఒద్దిరాజు ప్రకాశ్ చేతుమీదుగా గురువారం అందించారు. విద్యా ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు హాసినిని దీప్తి దత్తత తీసుకున్నారని, బీటెక్ పూర్తయ్యేంత వరకు కళాశాల ఫీజు చెల్లిస్తారని మహేందర్ వివరించారు.

నిబంధనలకు లోబడే అనుమతులు

కాశోజీ సెంటర్: వరంగల్ జిల్లా పరిధిలోని పైడిపెల్లి, రంగశాయిపేట, బొల్లికుంట ప్రాంతాల్లో జీడబ్ల్యూఎంసీ లే ఔట్ అనుమతుల కోసం ప్రతిపాదనలు రాగా, వాటిపై కమిటీ చర్చించి, నిబంధనలకు లోబడి అనుమతులు మంజూరు చేసినట్లు వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవి తెలిపారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో లే ఔట్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, సిటీ ప్లానర్ వెంకన్న, జిల్లా పంచాయతీ శాఖ ఇంజనీర్ ఇజ్జగిరి, రోడ్లు, భవనాల శాఖ జిల్లా అధికారి జితేందర్‌రెడ్డి, నీటి పారుదల శాఖ ఈఈ సునీత, ఏపీఓ రవీందర్, టీపీఓలు బషీర్, సుష్మా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన కమిషనర్

కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం

ప్రజల సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజాపాలన అర్జీలను పరిశీలించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి తెలిపారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కేంద్రాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకించండి

కాశిబుగ్గ: మతోన్మాదాన్ని వ్యతిరేకించాలని, లౌకిక తత్వాన్ని కాపాడుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య, ఎంసీపీఐ (యూ) రాష్ట్ర నాయకుడు గోని కుమారస్వామి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకుడు గంగుల దయాకర్ పిలుపునిచ్చారు. వరంగల్ ఏసీరెడ్డినగర్‌లోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం, ఎంసీపీఐ (యూ), సీపీఐ (ఎంఎల్), న్యూ డెమొక్రసీ, మాస్‌లైన్ వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అనేక కులాలు, మతాలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు నిలయమని వివరించారు. భిన్నత్వంలో ఏకత్వం గల ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. బీజేపీ, దాని అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ వంటి మత సంస్థలు ఈ దేశాన్ని హిందూమత దేశంగా తయారు చేయాలని, లౌకిక తత్వాన్ని దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఈక్రమంలో లౌకిక తత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు. సదస్సులో నాయకులు పెద్దారపు రమేష్, బాబు, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, సత్యనారాయణ, ఎస్.రత్నమాల, వి.దుర్గయ్య, నాయకులు పాల్గొన్నారు.



సదస్సులో అభివాదం చేస్తున్న నాయకులు

కాలనీల్లో సీసీ కెమెరాలతో భద్రత



మాట్లాడుతున్న ఏసీపీ నందిరాంనాయక్

కాశిబుగ్గ / రామన్నపేట : కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల మరింత భద్రత ఉంటుందని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ అన్నారు. ఇటీవల కాలనీలో జరిగిన చోరీలపై 19వ డివిజన్ వివేకానందకాలనీ వాసులకు గురువారం సాయంత్రం అవగాహన కల్పించారు. పోలీసులు భద్రత కల్పిస్తున్నప్పటికీ సీసీ కెమెరాల వల్ల అదనపు భద్రత కలుగుతుందన్నారు. కాలనీలో అనుమానాస్పదంగా ఎవరు కన్పించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లల చర్యలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, వారు డ్రగ్స్, మద్యానికి అలవాటు కాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, కాలనీ అధ్యక్షుడు సాగర్, క్యాతం రంజిత్, కొమురయ్య, చంద్రమౌళి, రవిందర్, లింగమూర్తి, చందు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి



వరంగల్ చౌరస్తా: ధర్నా చేస్తున్న నాయకులు



హన్మకొండ: దిష్టిబొమ్మను దహనం చేస్తూ..

వరంగల్ చౌరస్తా: రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా, గ్రేటర్ వరంగల్‌కు ప్రభుత్వం మొండిచేయి చూపిందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ విమర్శించారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో గురువారం సాయంత్రం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అంగడికి పోయి గొంగడి కొన్న మాదిరిగా ఉందని ఎద్దేవాచేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, గందె కల్పన నవీన్ కుమార్, నాయకులు రాణా ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, కాసు శిల్ప, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కార్యదర్శి గడల కుమార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో హనుమకొండ జిల్లాకు అన్యాయం

హన్మకొండ: రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం హనుమకొండ జిల్లాకు అన్యాయం చేసిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పీ జయంతలాల్ విమర్శించారు. ఈమేరకు బీజేపీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అమరవీరుల స్తూపం కూడలిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గురువారం దహనం చేశారు. జిల్లాకు నిధులు రాకపోవడానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేల వైఫల్యమే కారణమని విమర్శించారు. గురుమూర్తి శివకుమార్, శ్రీనివాస్, సారంగపాణి, రవీందర్‌రెడ్డి, అరవ్య రెడ్డి, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజు, శివ, ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

తెలంగాణపై ప్రధానమంత్రి మోదీ వివక్ష

కేయూ క్యాంపస్: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విధానాలు కనిపిస్తున్నాయని, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో తెలంగాణపై మోదీ వివక్ష చూపారని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన అధికారాన్ని కాపాడుకోవడం కోసం దేశంలోని అన్ని రాష్ట్రాల సంపదను ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాల కోసం కేటాయించినట్లుగా ఉందని ఎద్దేవాచేశారు. పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా నాయకులు డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ కొట్టె భాస్కర్, బిక్కూ నాయక్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన

హన్మకొండ: తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ నరేందర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ వీసీకే పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. నాయకులు తాడిశెట్టి క్రాంతికుమార్, చుంచు రాజేందర్, మచ్చా దేవేందర్, విశ్వతేజ, వినయ్, నిరంజన్, రంజిత్ గౌడ్, సుందర్‌రామ్, జేజే.స్వామి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటనారాయణ

కేంద్ర ప్రభుత్వం వివక్షను వీడాలి

వరంగల్ చౌరస్తా: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయించకుండా మోదీ ప్రభుత్వం వివక్ష పాటించడం శోచనీయమని ఎంసీపీఐ (యూ) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను వరంగల్‌లోని హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో గురువారం దహనం చేశారు. గోనె కుమారస్వామి, మంద రవి, నాగెల్లి కొమురయ్య, సుంచు జగదీశ్వర్, నాయకులు పాల్గొన్నారు.